ఆంధ్రభూమి వినోదవిజ్ఞానపత్రిక

ఆదివారం 21-1-1968

ప్రాణమిచ్చిన మిత్రుడు

తలుపు వందులోంచి మెల్లిగా చూసి తలుపుల్ని బార్లా తెరిచాడు శంకరం

గదిలో నవ్వడి లేదు

"ఇతను గదిలో లేడా?"అని మొదట అనుకుని "ఎటైనా వెడితే గదికి తాళం ఉంటుంది తాళం లేదు కనుక లోపల ఉండి ఉంటాడు" అని అనుకుని లోపలికి నేసి నడిచాడు,

"రమణా!" నెమ్మదిగా పిలిచాడు జవాబు రాలేదు.

నెమ్మదిగా అడుగులు ముందుకు వేస్తూ నడిచాడు. రమణను చూసినప్పటికి అతనికి ఆశ్చర్యం కలిగింది.

పుస్తకాన్ని చదువుతుకూర్చున్నాడు

కదానికి

రమణ. కుడిచేయి పేజీలను తిరగేస్తోంది. ఎదురుగా కనపడే పుస్తకంలోకి తల తిప్పి గబగబా చదివేస్తున్నాడు.

కొంత చదివేక శూన్యంలోకి చూస్తు కూర్చున్నాడు.

శంకరం ఒక్కక్షణంఅక్కడేనిల్చుండి పోయాడు.

పన్నగా పొడుగ్గా బాజూకుగా ఉన్న శరీరంలో ముప్పయివళ్ళ కృశించిన్నుధ్యాహ్నం పూట బ్రహ్మ దేవుడు పొగిడిపోవి రమణ అని పిలిచాడు.

రమణమచూస్తే మగాళ్ళే అరూయ పడతారు.

వేటిని పట్టించుకోడు రమణ. ఎవరైనా ఏదైనా అంటే నవ్వేసి ఊరుకుంటాడు. ఆ విశాల హృదయంలోంచి అ నవ్వు ఎక్కడ్నుంచి వస్తుందో తెలియదు.

రమణకి అన్నీ ఉన్నాయి కాని ... ఆనందమే లేదు.

అతని కళ్ళల్లో ఆనందపు తళతళలు లేవు అతనెప్పుడు నవ్వుతాడు – నవ్విస్తాడు. కాని ఆ నవ్వు వెనుక ఎంత విషాద గాధ...ఉందో

అదంతా బాహ్య ప్రవృత్తి శంకరం దిగులుగా చూసాడుమిత్రుడివంక ఆలోచనలకి బందీఅయి వేదనా లోకాలలో భ్రమిస్తున్న రమణ తన మిత్రుడికి ఎన్నోపార్లు దొరికిపోయాడు.మిత్రుడు కారణం అడిగితే—

"ఇప్పుడు నన్నేమి అడక్కు శంకరం తర్వాత చెబుతాను" ఎప్పుడూ ఇదేఅతని జవాబు.

సంధ్యాకాంత అలసిసోయిన అప్సరసలా పడమటిదిక్కులోని పర్వతం మీదికి చేరింది,

యిష్టం లేకపోయినా చంద్రకాంత తన వెన్నెల పైటని విసిరింది.

పుస్తకం ఎదురుగా ఉన్నా శూన్యంలోకి చూస్తు కన్నీటిని కారుస్తున్న రమణ వంక కరుణాపూరితంగా చూసాడు.

అతని హృదయం ఆర్ద్రమైంది. మెల్లిగా అడుగులు వేసుకుంటు వచ్చి కుర్చీ వెనక నిల్చుని అతని భుజం మీద చెయ్యి వేసాడు,

రమణ ఉలిక్కిపడి వెనక్కి చూసాడు. మిత్రుణ్ణి చూసి నవ్వుని అరువు తెచ్చుకోలేయాడు. కాని కనుకొలకుల్లో నిలిచిన రెండు ఆశ్రుకణాలు పుస్తకం మీద పడ్డాయి

"రమణా! వంటో బాగా లేదా?"

"ఆవుమశంకరం–రెండు రోజుల్నుండి తల నొప్పిగా వుంది."

అయితే నిన్ని అనలేదేం వాతో!"

"ఈ బాధ్యతాని కేం చెప్పను?"

"పోని, ఈ రెండురోజులు లీవు తీసు

అమరశ్రీ

కుని ఇంట్లోనే వుండకూడదూ"–

ఇంట్లో కూర్చుంటే ఏ మాత్రం తలనొప్పి మరీ ఎక్కువవుతుంది మాత్రలు వేసుకుంటే అదే తగ్గిపోతుంది

"అయితే డాక్టరు దగ్గరికి వెడదాం పద"

"నాతోపాటు నువ్వెందుకు? నే వెడతాలే"

"వద్దు రమణా! నా మాటవిను, పోనీలే నేనే వెళ్లి డాక్టర్ని తీసుకొస్తాను"శంకరం జయటికివెళ్లిపోయాడు. కొంత సేపయ్యాక డాక్టర్ని వెంటతీసుకుని వచ్చేటప్పటికి రమణ కిటికీలోంచి శూన్యంలోకి చూస్తున్నాడు.

డాక్టరు పరీక్షించి ఇంజెక్షన్ యిచ్చి మాత్రలు బానిచ్చి తిరిగి వెడుతూ- "రమణా! మీ మానసిక వ్యధే మీతల నొప్పికి కారణం. దానిని మరిచిపోయిగా ఉండండి వస్తాను" అంటూ వెళ్లాడు.

డాక్టర్ని సాగనంపి శంకరం లోపలికి వచ్చాడు.

"రమణా! అస్తమానమూ ఏ విషయాన్ని గురించి ఆలోచిస్తుంటావు. అలా ఆలోచిస్తుంటే బాధ కలుగుతుంది వాటినన్నిటిని మరిచి పోవడం మంచిది, ప్రయత్నించి మనసుకు శాంతయినా విశ్రాంతియ్యి",

నిశ్శబ్దపు పరిధిలో రమణ కూర్చుండి పోయాడు.

" అలా వెళ్లొద్దాం పద శాపేవు " అంటూభుజం తట్టాడు.

"వెడదాం పద"అంటు లేచాడు బద్ధకంగా ఒళ్లు విరుస్తూ.

యిద్దరూ రైలు కట్ట కవతల వైపు నడుస్తున్నారు, శంకరం మనస్సులో మిత్రుణ్ణి గురించిన ఆరాటం తగ్గలేదు.

చంద్రకాంత వెన్నెల చాపని భూమ్మీదపరిచింది. వెన్నెలకు తోడుగా చల్లగాలి,

కాటికి ఎడం వైపు ఉన్న మామిడి తోటలోకి వెళ్లా రిద్దరు, విశాలంగా తోటలా తిరుగు తున్నారు. వెన్నెల అంతా ఆ తోటలోనే ఉన్నట్టుంది. తోటకి వెనకాల పచ్చని పరిచేలు తాళం వేసినట్టు గాలి కెరటాలకు మెత్తగా నిశ్శబ్దంగా వూగు తున్నాయి. గాలి వాళ్లను దూసుక పోతోంది.

మోటబావికి అవతలి గట్టుమీద వేప చెట్టుక్రింద కూర్చున్నారు.

ఏం మాట్లాడాలో తెలీక తలవంచుకుని చేతో గడ్డి పరకల్ని తుంపుతున్నాడు. సాగిపోయే చల్లగాలికి,విశాలమైన నుదుటి మీద పడుతున్న వెంట్రుకల్ని సవరించుకుంటూ "రమణా! నీలో నువ్వే ఎందుకు కుములుతావు. అస్తమానమూ ఏ మాలో చిస్తావు? నాతో చెప్పవా?"

"ఆలోచించడానికి ఏ ముంది శంకరం.....ఏమీ లేదు".

జీవితంలో కష్టానికి – సుఖానికి వెలుక్కి – నీడకి నీ ప్రాణానికి – నా ప్రాణం అడ్డు వెలుగు నీడల్ని సమంగా పంచుకుంటాను అని అన్నట్టుగా శంకరం మనస్సు పైకి అనకుండా లోలోపల గొణిగింది.

పైకి అన నందుకు శంకరం సిగ్గుపడిపోయాడు.

"రమణా! నిన్నెప్పుడూ ఏదో విషయం బాధ పెడుతోంది. ఒంటరిగా కూర్చుని ఏడుస్తావు. నాకు చెప్పకూడదా? నే వినకూడదా? నీ బాధని నేను పంచుకోకూడదా?" అనురాగం లోంచి నిష్ఠూరం తొంగి చూసింది.

రమణ మెల్లిగా మెత్తటి కనుచెప్పల్ని ఎత్తి చూసాడు.

"శంకరం నీకన్నా ఆత్మీయులు నాకెవరున్నారు? నీకు చెప్పకుండా ఎవరికి చెప్పుకోను? నీదగ్గర నేను ఏ విషయాన్ని దాచను నా జీవితగాథ చెప్పితాను నీకు-కాని ఇప్పుడు కాదు, కొన్నాళ్ళు-పోయాక.

"కొన్నాళ్ళు – పోయాక నేనిక్కడుంటూ నేమిటి? ఎక్కడికో బదిలీ అవుతుంది. నేవెళ్ళాక తప్పదు. ఎల్లప్పుడూ నిన్ను వీడని నీడలా వుండాలనుకున్నా. ఉద్యోగం మనమధ్య అడ్డుగోడ వుతుంది. అడుగునే నీకు నీడలా వుండటానికి త్వరగా వెళ్ళి చేసుకో. ఆవిడ నీకూడా వుంటుంది రమణ తన పెదాల మధ్య చిరునవ్వుని కిరుపటాడు.

బిగుపట్టిన నవ్వుని చిదిమేశాడు.

"నేను పెళ్ళి చేసుకోదల్చలేదు శంకరం"

"ఏం!" తెల్లబోయాడు శంకరం. అనక్కి చంపుకోలేక రెట్టి దీ అడిగాడు.

"నా జీవితం నీ భానికి నోచుకోలేదు శంకరం ఇతరులకు మరేం చెప్పను? ఇంకా నేనెందుకు బాధపడకుండా ఉన్నా వా అర్థం కాకుండా ఉంది" అంటూ వెక్కి వెక్కి రోదించాడు

నిశ్చేష్టుడయి పోయాడు శంకరం. పానుభూతిగా వేపపూలు రాలాయి.

వాళ్ళిద్దర్ని మధ్యా మౌనం నవ్వింది, శంకరం తలత్తి చూశాడు.

నూటిగా అడిగాడు—

"నువ్వెవరినయినా ప్రేమించావా?"

మిత్రుడి ప్రశ్నకి అదిరి పడ్డాడు రమణ. తలవంచుకున్నాడు.

తన జ్ఞాపకాల్ని ఎంతగా అదుపాజ్ఞాలానికి తొక్కినా అది ఉబికి వస్తున్నాయి. వాటిని దాచుదామనుకున్నా దాచలేకపోతున్నాడు.

అదిరిపడ్డ మనసును అరచేతిలో దాచుకుని "నీ ప్రశ్నకు జవాబు చెప్పలేను శంకరం" అని అంటూ లేచాడు.

వెనకముందు అతని భుజంమీద చెయ్యి వేస్తూ లేచాడు శంకరం.

"అలా అడిగా వేం శంకరం" తల వంచుకుని నడుస్తూ అడిగాడు. గతపు అనుభూతి ఒక్కసారి అధఃపాతాళంలోంచి తొంగిచూసింది. నిర్వచించరాని భావోద్వేగంతో అనుభూతిలోని ప్రళయం నమ దాచి కన్నుల్లో నునునిగ్గును నిలుపుకున్నాడు. అ నునునిగ్గు కన్నీళ్ళలో కలిసిపోయి కాలిక్రిందకదిలి వెనక్కి వెడుతున్నపూల మొక్కల్లో దాక్కుంది.

"ఆ! ఏం లేదు. నీ జీవితంలో అలా జరిగింద్దేమో నన్న అనుమానం కల్గింది. అంతే! అంతకంటే మరేం లేదు"— స్నేహితుడిలో ప్రకోపిస్తున్న అనుమానాల కాలుకు నీడల్ని గమనించి మందహాసం చేశాడు రమణ.

స్నేహితుడు తన చరిత్ర తెలుసుకోవడానికి ప్రాధేయ పడకూడదనుకున్నాడు ఒకవేళ శంకరం "నా బంగారు తండ్రి! కాలాలకొండ! నీ కథ చెప్పవూ" అని ప్రాధేయపడగానే చెప్పకుండా బిగుసుక కూర్చుందా మనుకున్నాడు.

రమణ ఊహించినట్టు ఏదీ జరగలేదు శంకరం ప్రాధేయపడనూ లేదు రమణ చెప్పనూ లేదు.

"నా ప్రశ్న నిన్ను వేదిస్తే నన్ను మన్నించు రమణ!" అంటూ అతని భుజం మీద తన చేయిని వేశాడు ఆప్యాయంగా.

"నేను క్షమించాల్సినంత పనేం చెయ్యలేదుమన్నా, కాని ఆమే ఎప్పుడూ నాకు గుర్తుకువస్తూ ఉంటుంది శంకరం ఆమె పట్ల ప్రేమో, మరేమో నాకు తెలియదు కాని ఆ జ్ఞాపకాలు మాత్రం నన్ను ఉక్కిరి బిక్కిరి చేస్తాయి. అప్పుడప్పుడూ."

ఆ పక్కగా వింటూ నడుస్తున్నాడు శంకరం.

యిద్దరూ రైలు కట్టను దాటి యవతలివైపు నడుస్తున్నారు.

వెన్నెల – తలంటుకుని స్నానం చేసి జుట్టు విరబోసుకున్నట్లుగాఉంది. చల్లగాలి మత్తు మందునికూడామరిపిస్తోంది.

యిద్దరిమధ్యా చోటు చేసుకున్న నిశ్శబ్దాన్ని దూరంనుంచి వినబడుతున్న సన్నాయిపాట ఛేదించింది.

యిల్లు దగ్గర పడింది.

"ఈ రాత్రి నా గదిలోనే ఉండరాదూ శంకరం. నా ఒంటోకూడా బాగా లేదు. ఒంటరిగాన్ని ఏం తోడదు నువ్వుంటే ఒంటరితనం నా నుండి దూరమవుతుంది" అంటు మిత్రున్ని ప్రాధేయపడ్డాడు.

పని మనిషి తెచ్చిపెట్టిన క్యారియర్ని యిద్దరు పంచుకున్నారు.

యిద్దరూ భోజనాల్ని ముగించి వాకిట్లో వేప చెట్టు క్రింద మేను వాల్చారు.

వేప పూత జాలిగా సన్నగా అప్పుడప్పుడూ రాలుతోంది.

"మొదట్నుంచి చెప్పవా నీకు?అంటున్నట్లు దీనంగా చూసాడు.

"ఆ చెప్పేదేదో మొదట్నుంచి చెపితే పరిపోతుందిగా. మధ్యలోంచి చెపితే అర్థమయిచస్తుందా?" శంకరం కూడా తన చూపులతోనే సమాధానమిచ్చాడు

"ఉండు! జ్ఞాపకం చెయ్యకుంటాను" అంటూ గతపు చరిత్రలో అనుభూతుల పేజీలు తిరిగేసాడు. మనో వాకిట

(మిగతా 4వ పేజీలో)

రోదసీ పరిశోధనలో అద్భుతమైన ప్రగతి

"వోస్టోక్"లో నేను రోదసీ యాత్ర జరపివచ్చి ఎన్నో కాలంగాలేదు. కాని ఆ తరువాత గడచిన అత్యల్పకాలంలోనే రోదసీ ఇంజనీరింగు ఎంతో అభివృద్ధి చెందింది. రోదసీ పరిశోధనలో మానవుడు అద్భుతమైన ప్రగతిని సాధించాడు.

మొదట ఒక మనిషి మాత్రమే కూర్చునే రోదసి నౌకలు వచ్చాయి. ఆ తరువాత ఇద్దరు. ముగురు కూర్చొన కలిగే నౌకలు వచ్చాయి. భవిష్యత్తులో వచ్చే రోదసీ నౌకల నామికా భాగాలలో వివిధ వస్తువులకు స్థలంకేటాయించిన వాడుండవచ్చు. వారు ప్రతి ఒక్కరూ తమ తమ ప్రత్యేక కర్తవ్యాలను నెరవేర్చడమేగాక అవసరమైతే ఒకరి పనిని మరొకరు చేయగల్గి కూడా వుంటారు. వారు రోదసిలో ఎక్కువసేపు వుండవలసి కూడా రావచ్చు. వారికి కావలసిన వాటినన్నిటిని సప్లయి చేయ డానికి సిల్బందిని మార్చుడతోనూ చేయడానికి సాదాగావుండే రోదసీ నౌకలు అవసరమౌతాయి.

సుదూర రోదసీ యాత్రలను గురించి మనమంతా కలలు గంటున్నాము. ఆ రోజు ఎంతో దూరంలో లేదని నేను అనుకుంటున్నాను భవిష్యత్తులో జరిగే రోదసీ యాత్రలు ఇంకా ఎక్కువచిక్కులతో కూడినవిగా వుంటాయి. రోదసీ యాత్రికుడు మనకు తెలియని పరిమాణాలను ఎదుర్కొనవలసి వుంటుంది. రోదసీ నౌకలు ఒంటరిగా దీర్ఘయాత్రలు చేయజాలవు. రేడియో కమ్యూనికేషన్ ఒక్కటే దానికి సరిస్కారమార్గం కాజాలదు. భౌతిక విషయంలో పరస్పర సహాయమూ, సహకారమూ అవసరం.

మానవుడు రోదసీ నౌకలో మంచి వెలుపలికివచ్చి రోదసి నిమలో అడుగు పెట్టడమనేది అత్యంత ముఖ్యమైన విషయం. అది. రోదసీ నౌకల రూపకల్పనలోనూ రోదసీ పరిశోధనలోనూ కొత్త ధోరణులకు దారితీస్తుంది.

రోదసిలో నడయాడటం దేనికి?

రోదసీ యాత్రికుడు రోదసిలో నడవడం ఎందుకు నేర్చుకోవాలి అని అడగటం, వానికుడు తత ఎందుకు నేర్చుకోవాలి అని అడిగినట్టుగా వుంటుంది. రోదసీ నౌకలు ఒక దానినొకటి కలుసుకున్నప్పుడు వాటికి అనేక రకాల మరమ్మతులు అవసరం కావచ్చు. ఇతర పనులుకూడా వుండవచ్చు. ఇది ఊహాకల్పనకాదు. వాస్తవికమైన విషయం. రోదసీలోకి ఎక్కువ మంది వెళ్ళేకొద్దీ, రోదసి నౌకల వెలుపల వారు ఎక్కువ పని చేయవలసి వుంటుంది.

చిక్కులలో ఇరుక్కున్న రోదసీయాత్రికులను రక్షించడానికి కూడా ఏర్పాట్లు చేయజాలి.

రోదసీ నౌకలు. రోదసీ యాత్రికులను వేడిమి నుంచీ. ఇతర ప్రభావాల నుంచి కాపాడతాయి. అందుకు అవి చాలా గట్టివిగా వుంటాయి. మంచి బందోబస్తుచేయబడివుంటాయి. కక్ష్యలో చాలా మరక్షితమైనవిగా వుంటాయి. కాని, వేరొక అరలోనుంచి మందనం లోకి ప్రవేశించడానికి అమర్చిన కంతలు తెరచుకొని ఎవరైనా బైట నుంచి లోపలికి వచ్చినప్పుడు కనక మందపంలోని వాయుపీడన తగ్గిందంటే లోపల వున్న వారందరూ చనిపోతారు. ఈ ప్రమాదం సంభవించకుండా నిరోధించడానికి నమ్మకమైన తలుపు బిగింపులు, ప్రాణ రక్షణ ఏర్పాట్లు వుండాలి.

మానవ చోదిత రోదసీ నౌకలు లేకుండా భవిష్యత్తులోరోదసీ యాత్రలు జరుగుతాయని ఊహించ జాలము. స్వయం చోదిత రోదసీ నౌకలతో మాత్రమే రోదసీ పరిశోధనలు జరపడం ఇతర గ్రహాలను గురించి తెలుసుకోడం అనేది అనంతభవం. ఈ స్వయం చోదిత రోదసీ నౌకలు మనకు చాలాసమాచారాన్ని తెలియజేశాయని. ఇంకా తెలియజేస్తాయని అనడం నిస్సందేహం. అయినప్పటికి, నా అభిప్రాయంలో రోదసీ పరిశోధనలో అని మొదటి మెట్లు మాత్రమే. ఆ పనిలో సంపూర్ణ విజయాన్ని సాధించగలవాడు మానవుడే.

అయితే అందుకు కావలసిన లక్షణాలన్నీ అతనికున్నాయా? రోదసీ పరిశోధనలో మానవుడే అత్యంత బలహీనమైన లింకు అని, అతని శరీర యంత్రం అందుకు తగినదికాదని, ఆ పనిలోఎర్పడ విజయం సాధించజాలనంత బలహీనమైనదని కొందరంటున్నారు. ఈ వాదనలకు కొంత ఆధారంలేక పోలేదని అనిపిస్తుంది.

రోదసీ యాత్రలు మొట్టమొదటి సారిగా మనిషి నివసించవలసిన, పని చేయవలసిన వాతావరణాన్నిపూర్తిగా మార్చివేశాయి. దీని మూలంగా రోదసీ యాత్రికులు, వారికి ప్రాణ రక్షణ ఏర్పాట్లుచేసే డిజైనర్లు ఆ విషయాన్ని గురించి ఎక్కువ ఆలోచించవలసి వస్తోంది.

రోదసీ నౌకలో భార రాహిత్య స్థితిని అనుభవించవలసి వస్తుంది. ఇంతవరకు జరిగిన రోదసీ యాత్రలు తెల్పుతున్నదేమిటంటే శారీరక బలం కొంత తగ్గినప్పటికి మానవుడు భారరాహిత్య స్థితికి కొన్ని వారాలవరకూ ఎట్టుకోగలడు. అమెరికన్ నిపుణుల అభిప్రాయంలో 30 రోజులకంటె మనిషి భారరాహిత్య స్థితిని భరించలేడు.

ఈ విషయమై శాస్త్రజ్ఞులు ఇంకా ఎక్కువ కృషి చేస్తున్నారు. ఎందుచేతనంటే మనకింతవరకు తెలిసిన సమాచారం చాలదు. అయినప్పటికి మానవుడు ఎక్కువ

యూరి గగారిన్

(తొలి రోదసీ యాత్రికుడు)

రోజులు రోదసీ ప్రయాణానికి తట్టుకొని గట్టెట్టు చేసే మార్గాలు, సాధనాలు కనిపెట్టబడజాయని నమ్మడానికి ఆధారాలున్నాయి.

రేడియేషన్‌నుండి రక్షణ

సోవియట్ యూనియన్ ప్రపంచంలో కెల్లా తొలి మానవ నిర్మిత ఉపగ్రహాన్ని రోదసిలోకి ఎగురవేసినందుకు కొద్ది రోజుల క్రితంవరకూ రోదసీ యాత్రికులకు శాస్త్రీయ రేడియేషను అత్యంత ప్రమాదకరమైనదని భావించబడలేదు.

ఇంతవరకది రోదసీ యాత్రికుల ఆరోగ్యానికిగాని, ప్రాణానికిగాని తీవ్రమైన ప్రమాదం వీరి కలిగించలేదు. కాని, రోదసి నౌకలు ఎల్లప్పుడూ భూగోళానికి దగ్గరగా వుండే కక్ష్యలోనే ప్రయాణించేవి ఇప్పుడు కాకపోతే కొన్నాళ్ళ తరువాత అయినా ఇతర గ్రహాలకు ప్రయాణం చేసేమనుష్యుల ఎత్తిన మారదు. అప్పుడు రేడియేషను చాలా ఎక్కువగా వుండవచ్చు అంతేగాక, అప్పుడప్పుడు చలికాగే సౌర జ్వాల నాలను గురించి కూడా మనం మరచిపోకూడదు ఆ జ్వాలలు జరిగినప్పుడు రోదసిలో రేడియేషను చాలా తీవ్రమైనదని నమ్మకం.

ఇతర గ్రహాలకు ప్రయాణం చేసే రోదసీ నౌకలలోవివాదిగా వ్యయాలను అహారం ఏమిటి? అగారక గ్రహానికి ప్రయాణంచేసే రోదసియాత్రిక బృందానికి ఎంతఆహారం, ఎంత నీరు కావలసి వుంటుందో తెలుసా ?

అటోమేటిక్ రోదసి నౌకలను నియంత్రణమే ఉపయోగించాలని వాదించే వారు వెంటనే గణక యంత్రాలమీద తెల్పి లెక్కలు కట్టి భవిష్యత్తులో మానవ నిర్మాణచే రాకెట్ బూస్టర్ కూడ అంత బరువును పైకి ఎత్తజాలదని చెప్పేస్తారు

అరబువారే అలాంటి ప్రశ్నలను అడుగుతారు.

మానవునికి ఆ రోదసి యాత్రికుల్ని దానికి కొన్ని టన్నుల బరువుగల ఆహారము నీరు కావలసివస్తాయి. ఒక రోదసి నౌక వాటిని మోసుకొని పోజాలదు. అంటే ఇక ఇతర గ్రహాలకు ప్రయాణాలు మానుకోవాలన్న మాట అనిపిస్తుంది

రోదసిలో ఉష్ణగ్రహాలు

కాని మనుషులకు మార్గం పుట్టుకు భవిష్యత్తులో రోదసి యాత్రికులకు ఏ విధంగా ఆటంకం కలగకుండా చేయ పడుతుందని నా అభిప్రాయం. ఉష్ణగ్రహాలుగా పుడి వాటిలోనికి జారుకూరగాయలు నిండిన నిలువ్రదం పొలువా పండుతు వు. రేడియేషనుగా రూపొందించబడిన రోదసి నౌకలు కొన్నిభూమిచుట్టూ తిరుగుతు వుండాలా కక్ష్యలో ప్రవేశ పెట్టబడ్డాయి. అప్పుడు మనం రైలు బళ్ళకు బోగీల నెక్కించి తగిలించుకు పోతాం.

ఇదంతా చోద్యంగా తోస్తోందా నా దగ్గ నేను అడుగుతున్నాను అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి వ్యవసాయ శాస్త్రజ్ఞులు, జీవశాస్త్రజ్ఞులు, రోతిని నౌకా రూపకల్పనకర్తలు ఎంతో కృషిచేయవలసి వుంటుంది నిజమే, కాని అలాంటి రోదసి ఉష్ణ గ్రహాలు తప్పక నిర్మించబడతాయని నేను అనుకుంటున్నాను,

పోతే, మానవుడు రోదసీనౌక వెలుపలికి వచ్చి పనిచేసే సంగతిని గురించి ఏమిటి? ఇది కూడా చాలా చిక్కుతతో కూడిన సమస్యే. రోదసిలో మనవాళ్ళు జరిపిన మొదటి "నడకలు" తెలిసినది ఏ మంటే అందుకు ఎంతో శక్తి కావాలి. అందుకోసం టూమి మీద

(మిగతా 4వ పేజీలో)

మంచి రుచికి, ఆరోగ్యానికి

ఆగ్‌మార్కు స్వచ్ఛమైన నెయ్యినే వాడండి

అన్నిజనరల్, కిరాణ దుకాణాలలో 1కిలో, 2కిలో, 4కిలోప్యాకింగులలో లభిస్తాయి

పన్నాలాల్ హీరాలాల్ భంగాడియా

లేగంబజార్, హైదరాబాద్-12

ఫోన్: 42989

70 సంవత్సరాలకుపైగా స్వచ్ఛమైన నెయ్యికి ప్రఖ్యాతి గాంచియున్నారు.

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనంలోని మా స్టాల్‌ను సందర్శించండి!

కాల్గేట్‌తో చెడ్డ శ్వాసను నిరోధించండి రోజంతా దంతక్షయం జరుగకుండా కాపాడుకొనండి!

ఎందుచేతనంటే:ఒక్కసారి తోముకుంటేనేకాల్గేట్ డెంటల్ క్రీమ్ నోటిలో దుర్వాసనను మరియు దంతక్షయమునకు కారణమైన సూక్ష్మక్రిములను 85% వరకు తొలగించును.

కాల్గేట్ 10 మందిలో 7 గురికి చెడ్డ శ్వాసను వెంటనే నిరోధించిందని మరియు లోపలం అయిన వెంటనే కాల్గేట్ పళ్ళతో పళ్ళు తోముకొనుట వల్ల ఎక్కువ మందికి దంతక్షయమును బాగా అరికట్టగలదని. పూర్వము దంతశాస్త్ర చరిత్రలో ఎన్నడూ తెలియ లేయనంతగా శాస్త్రపరిశోధనల వల్ల నిరూపించబడినది! ఒక్క కాల్గేట్ మాత్రమే దీనికి రుజువును కలిగివున్నది.

పళ్లను కాల్గేట్‌తో సక్రమంగా పళ్ళు తోముకునే, అంచాటను శరీరాన అపంలిస్తాడు, ఎందు చేతనంటే ఎక్కువ పేస్టు వినియోగించి పిప్పరమెంట్ లాటి సువాసనంటే వారికి రాలా ఇష్టం.

శుభ్రతకొరకు, తాజా శ్వాసకొరకు మరియు పండ్లు తెల్లగా వుండుట కొరకు కాల్గేట్‌తో పండ్లను సక్రమంగా తోముకొనండి.

...ప్రపంచములోని ఏ ఒక్క ఇతర డెంటల్ క్రీమ్‌లకన్నా కాల్గేట్‌నే ఎక్కువ మంది వాడుతున్నారు.

మీకు పౌడర్ కావాలంటే, ఈ వారమున్నింటిని కాల్గేట్ టూత్ పౌడర్ ద్వారా పొందగలరు.. ఒక డబ్బా నెలల కరవది వస్తుంది...



తలనొప్పి?

అవేదన®

తీసుకొని చిటికిలో పోగొట్టండి



ఆశ్చర్యకరమైన "ఎఫెక్ట్" కల అవేదన్ తలనొప్పి, జలుబు, ఫ్లూ యితర శరీర నొప్పులను త్వరగా, సురక్షితముగా, నిశ్చయముగా నివారణచేస్తుంది.

SQUIBB SARABHAI CHEMICALS

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కు. దీని లైసెన్సు ఎడమోగదాదుల కరంచంద్ ప్రేమ్‌చంద్ ప్రయివేట్ లిమిటెడ్.

Shilpi SC-51/67 TL

(శివ పేజీ తరువాయి)

మార్చుని.

శంకరం ఆవేశంగా వినేస్తున్నాడు. మిత్రుని కళ్ళలో మాటిగా చూడకుండా చెప్పుకుపోతున్నాడు రమణ.

గతాన్ని పూర్తిగా జ్ఞాపకం తెచ్చుకోవడానికి కళ్ళు మూసాడు రమణ.

అలసిపోయిన అస్వరంలా నిద్రపోతున్న ఆలోచనల్ని అనుభూతుల శుభ్రపర్చే లేపాడు.

"పోయిన వేసవి సెలవులో యింటికి వెళ్ళాను. అప్పటికే యం. ఏ. పరీక్షలు బాగా రాసి వారం రోజుల్లో అత్తయ్య రమ్మని కబురంపుతే వాళ్ళూరికి వెళ్ళాను. అత్తయ్య అంటే మా నాన్నగారితో ఖుషీట్టు పు. మామయ్య కాలంచేసి రెండేళ్లు దాటింది. పిల్లలుగా ఉన్న వాళ్ళు.

"రమణా! వాకే ఓ కూతురు ఉంది ఉంటే నీకిచ్చి పెళ్ళి చేద్దును కాని ఏం చేయను!" అని ఎప్పుడూ వాపోతుంది

"అప్పటికే నన్ను నాన్న పెళ్ళిచెయ్యాలని తొందరపడుతున్నాడు. ఎంతగా వారించినా ఆయన వినిపించుకోవడం లేదు. విధిలేక సరే నన్నాను

నేను సరే అన్న తక్షణం ముండి సంబంధాలని చూసుకున్నారు.

అసలు నేను అత్తయ్యవున్న ఊరికి వెళ్ళిది అదే వినిమీద.

వాళ్ళ మాటని కాదనలేను. పాపం వోళ్ళాశాల్ని వెల్లడిచేయలేను

ఓ రోజు పొద్దునపూట అత్తయ్య భోజనాన్ని వడిస్తూ "రమణా! పక్క వళ్ళో నీ కోసమని ఓ సంబంధాన్ని చూసాను. మన్నయ్య కాలంచేసి రెండేళ్లు దాటింది. పసిబిడ్డలుగా ఉన్న వాళ్ళు.

"రమణా! వాకే ఓ కూతురు ఉంది ఉంటే నీకిచ్చి పెళ్ళి చేద్దును కాని ఏం చేయను!" అని ఎప్పుడూ వాపోతుంది

"అప్పటికే నన్ను నాన్న పెళ్ళిచెయ్యాలని తొందరపడుతున్నాడు. ఎంతగా వారించినా ఆయన వినిపించుకోవడం లేదు. విధిలేక సరే నన్నాను

నేను సరే అన్న తక్షణం ముండి సంబంధాలని చూసుకున్నారు.

అసలు నేను అత్తయ్యవున్న ఊరికి వెళ్ళిది అదే వినిమీద.

వాళ్ళ మాటని కాదనలేను. పాపం వోళ్ళాశాల్ని వెల్లడిచేయలేను

ఓ రోజు పొద్దునపూట అత్తయ్య భోజనాన్ని వడిస్తూ "రమణా! పక్క వళ్ళో నీ కోసమని ఓ సంబంధాన్ని చూసాను. మన్నయ్య కాలంచేసి రెండేళ్లు దాటింది. పసిబిడ్డలుగా ఉన్న వాళ్ళు.

"అంతరూ బాగున్నారమ్మా!" అంటూ ముందుకు వెళ్ళిపోయాడు.

తరువాత చెప్పింది "వాళ్ళింటి పొలేరు" అని.

యిలు చేరుకున్నాం. లోగిలిలో బాలుగు పడుచుకళ్ళు పైకు శపాకీ ఆడుకుంటున్నాయి.

"అక్కా మనింటికి ఎవరో వస్తున్నారే" అంటూ తుళ్ళిపడి లేచి నిల్చుంది.

చెల్లెలిమాటవిని మా వైపు కళ్ళు విప్పార్చి చూసింది.

"నువ్వెప్పుడు పూర్తిగా అడకుండా మధ్యలోనే లేస్తావు. నువ్వు చేసే చెప్పుడు వెధవ పనులే!" అంటూ నిల్చుంది.

"ఆ వచ్చేది చిన్నమ్మేనే! వచ్చే వాళ్ళని ఆహ్వానించకుండా, పలకరించకుండా ఉడటం వెధవ పనులంటూ వేమిలే" అంటూ అక్క వైపు చూసింది.

"ఇదెక్కడిగోలే! చిన్నమ్మ మనకు తెలిసిందేగా! ఆవిడకూడా వచ్చినతనను నిన్ను చూడటానికి రాలేదుగా తొందర లేదు. ఈ ఆట కానివ్వు" అంది.

"అదిగాదే! అటూ లోపలిగుమ్మం కేసి తిరిగి అమ్మా! చిన్నమ్మా వాళ్ళొచ్చారు" అంది ఇదంతా మేం గుమ్మంలోకి వెళ్ళి వెళ్ళగానే జరిగింది.

నలభయి ఏళ్ళు దాటినిటావిడవచ్చి మమ్మల్ని ఆహ్వానించింది.

లోపలికి వెళాక అత్తయ్య నన్ను పరిచయం చేసింది

"బాబు ఇది మీయిల్లే అనుకో! సిగ్గు పడమోకా" అనిఅంది.

బాళ్ళదిఅత్త పెద్దగా కానిమాటూలు వ పొరు. మామూలు స్థితి మనుతులు. ఇలు మామూలుగా ఉంది అనిల్లేం కాదు అదే పెద్దదిలావు ది. అన్నిటికిమించి ఆవిడకప్పటికైనా స్వాభిమానం నా మత బాకు నచ్చింది.

మే. పెళ్ళిచూపులకని వెళ్ళినట్టు నాకు అత్తయ్యకన్న మరెవ్వరికీ తలియదు.

"పోనీ పొడర్ని మొహానికి రుద్దుకుని తెచ్చి పెట్టుకున్న వినయంతో మనముందు కూర్చుని టారు ఈనాటి పిల్లలు పెళ్ళిచూపులు అలా ఉండకూడదు మనం పెళ్ళిచూపులకని వెళ్ళుతున్నట్టు ఎదుటవాళ్ళకి తెలియకూడదు. సహజంగా వున్నప్పుడు చూడాలితన్న మరోలా చూడకూడదు అత్తయ్య బయలుదేరెప్పుడే నాకిపయాన్ని లోపిస్తోంది

సాధ్యాన్నపు భోజనాలయ్యాక వాళ్ళందరూ చాలా సేపు మాట్లాడుతూ కూర్చున్నారు నేనుమాత్రం నాకై చూసిన గదిలో వెళ్ళి పడుకున్నాను.

పడుకున్నాక పచ్చిన్నిద్రకి అలోచన అడుగుడి ది

పడ చుకళ్ళు నాలుగు మనసులో పెదిలాయి వాళ్ళిద్దరి మొహాలోనూ నా మనసులో మనసులోని హృదయ నిర్మలభావాలు కనిపించాలి అలిత్యం— తొలిచూపున్నాయి.

వాళ్ళిద్దరి పదనాలు తేటపడ్డంతో వెలుగొందని వారి పుట్టుకతోనే చిరునవ్వుతో పుట్టినట్టు ఉన్నదే నేమోనాది కొంచెం సేపయినా వారిని పక్కుపెట్టి పరీక్షిద్దాం.

వేల్కొనే పరికి సుమారు మూడు గంటలయి ఉంటుంది మధ్యాంతరకుర్చీ టానికని గదిలోపలుపలి భాగంలోని పరందుగా! చక్కగా ఇంటికి వెళ్ళి మీవాళ్ళ గారితో చెప్పి ముహూర్తం పెట్టించి త్వరగా వచ్చాడు!

"మా నాన్నగారు అప్పుకుపుకుతేలేక తతిధ జరిగేదేకాదు. శంకరం...ఇతిథి జరిగేదేకాదు."

అంటే నీ ఉద్దేశం"

"ఇదివా ఉద్దేశం కాదు మాటా నన్న ది. మా కుటుంబాల మధ్య అంతస్తు అడ్డుగోడగా నిలచింది.

"ఈ ఇరవయ్యేళ్ళ కాలంలో అంతస్థే మిటోయి! నచ్చినదాన్ని చేసుకోవాలి కాని.

"అని మరం అనుకోగానే సరిపోదు. మనవాళ్ళు కూడా అనుకోవాలి ఇంట్లో అందరిమాటా ఒకటయితేనెత్తు పని సవ్యంగా జరగదు."

"కా చదువుకయిన ఖర్చుయినా వరకట్నం కిందరావాలని మా నాన్నగారి అభిప్రాయం. వాళ్ళు అంతఇవ్వలేరని అత్తయ్య చెప్పింది. అ తటితో అంపమ స్యాపరిష్కారమే జరగలేదు.

"అందుకని నువ్వు వెళ్ళిచేసుకుని ముఖంగా ఉండక ఇలాగ ఎన్నాళ్ళుని బాధపడతావు అ అమ్మాయిని తలుచుకుని. వెళ్ళిచేసుకో చప్పుడవ కుండా తరుపాత మీ నాన్నగారేం చేస్తారు చూద్దాం" మన పెద్దాళ్ళు మనల్ని అర్థం చేసుకోరు. మీ నాన్న పంపాయించింది చాలా ఉంది కదు. యింకా వరకట్నం ఎందుకు నువ్వొకడివేకదా? ఎంతసేపు డబ్బు...డబ్బు...డబ్బు కాని ఎదుటి మనుష్యుల్ని అరం చేసుకోరేం విళ్ళు నీమాటని నిన్ను భాతరుచెయ్యని పెద్ద మనిషిని నువ్వు మాత్రం లెక్కెందుకు చెయ్యాలి.

"మీనాన్నగారు డబ్బు పవితేనే రోజుగడుస్తుందన్నమాట లేదు.ఎలాగూ నెలకు నాలుగైదొందలు సంపాయిస్తున్నావు. ఏమిటో నీ తత్వం చెప్పాడి హాయిగా చిలకా-గోరింకల్లా ఉండక."

రమణ మౌనంగానిటూ కళ్ళుమూసుకుని పడుకున్నాడు

శంకరంమాటాన్ని దూరంగా నెట్టాడు:

"నువ్వు ఊ...అను రమణా! నేవెళ్ళి మాట్లాడి వసాను మీవాళ్ళు ఒప్పుకున్నారా సరేసరి. లేదానేను మీవదినా పీటలమీద కూర్చుని నిపెళ్ళి ముగిస్తాం."

రమణ మౌనంగా ఆలోచించాడు.

"అవును తన మాటని తనని భాతరు చెయ్యని వాన్నకు తమమాత్రం గౌరవ మెందుకివ్వాలి? ఉన్నంతసేపు ఎదుటవాళ్ళదగ్గర్నుండి ఆశించడమేకదా తనకు లేనప్పుడు ఆశించినాఅర్థముందా" అ దముంది మనస్సు ఎదురు తిరిగింది

"మనుష్యుడు ఒక్కసారి మనాన్నని ఈ విషయంలో కదిలించాడు. ఏమంటాడో తెలుస్తుంది?"

"మీ నాన్నా ఒప్పుకున్నా ఒప్పుకోకున్నా ఆఅమ్మాయితోనే పెండ్లి మాత్రం కాయం చేస్తాను. ఏమంటావు చెప్పు?"

"సరే నీ యిష్టం."

"అ కాదు రేకాని ఇంతకీ ఆఅమ్మాయి వాళ్ళదేవూరు వాయనా!"

"ఊరి పేరు జ్ఞాపకం లేదు కానిమాధవీపురానికి దగరగా ఉంటుంది.

"అయితే మా అత్తారింటికి దగ్గరే అన్నమాట ఛీమ!"

"అదిసరేకాని బాలా రాత్రయింది యికపడుకో- రేపొద్దున మిగిలా నివరాలన్ని చూద్దాం."

* * *

నిద్రలోపున్నయిద్దరి మిత్రులమీదా వేపపువ్వు భవిష్యత్తుసూచిస్తుంటుంటా. తనలో తమ నవ్వుకుంటూ తు పరంగా జాలిగా వాళ్ళ పక్కలోకి చేరుకుంటోంది.

మర్నాడు పొద్దున పని వసిమి వచ్చి లేవేవరకు యిద్దరూ లేవలేదు

పనిమనిషి శంకరంతో పదోమాట్లాడుతోంది.

"రమణా! ఇప్పటికి బండికి మీ వదినవచ్చిందంట యింటి ముందు కూర్చుందట. నేవెడుతున్నాను" అని మగతనిద్రలో ఉన్న మిత్రునికి చెప్పి వెళ్ళి పోయాడు.

మధ్యాహ్నం కాలేజీలో శంకరానికి ఓ ఉత్తరం యిచ్చి చదవమన్నాడు,

శంకరం ఉత్తరం విప్పాడు.

చిరంజీవి రమణకి-

ఆశీర్వచనములు.

ఏమిటో: ఈ మధ్య ఉత్తరాలు రాయటం మానుకున్నావు మీ అమ్మకు ఎప్పుడూ నీ గురించి [illegible] నిన్ను కాదని [illegible] కుచేదేముంది. అందుకని అక్కయ్య తోకలిసి వెళ్ళి ముహూర్తం పెట్టి వదార్థాక ఉత్తరం రాస్తాను నీసుఖమే నాకాంక్షవలసినది "

శంకరం అంటూ మిత్రుడికి ఉత్తరం అందిచాడు.

కాలేజివదిలాక యిద్దరుయిళ్ళకిమరలారు

మధ్యలో రమణను వాళ్ళిటిలోకి పదిలేశ "నువ్వు తయారయి వస్తూ ఇంటికి వచ్చేసెయి; కాఫీ తాగి అక్కడి నుంచి కాసేపు తిరిగొద్దాం" అని చెప్పేసి యింటికి వెళ్ళాడు.

అర్నెల్ల నుండి స్నేహమయికాశంకరం ఇంటికి ఎప్పుడూ వెళ్ళలేదు. కాఫీ కని పిల్చినా వెళ్ళకపో బావుండదని రమణ వెళ్ళాడు

అతను కాలింగ్‌బెల్‌కి వెళ్ళి పరికి ఎవరో ఆడామె వాకిట్లో కుర్చీలను సర్దుతూంది రమణాను దూరం నుండి చూడగానే లోపలికివెళ్లి పనిమనిషిని పంపింది.

"అయ్యగారు బాత్‌రూంలోఉన్నారు కూర్చోండి" అంది.

రమణ ఒక్కడే వాకిట్లోని కుర్చీలో కూర్చున్నాడు దిక్కులు చూస్తూ.

పది నిమిషాలయ్యాక తడిగా ఉన్న వెంట్రుకలని తుడుచుకుంటూ వాకిట్లోకి వచ్చాడు శంకరం.

తలపు వెనకగా నిల్చుని చేలో ఫలహారాన్ని కాఫీని పనిమనిషితో పంపింది అతని భార్య.

"ఎవరో కాదులే; మనబాడే" లోపలికి వెడుతున్న భార్యనుచూసి అన్నాడు శంకరం.

ఆవిడఅక్కడేఆగి వెనక్కి తిరిగినిల్చుంది

"ఇదిగో మీ వదిన రుక్మిణీ! ఈ యన నా కాలేజిలో నాతోపాటు పనిచేస్తాడు. పేరు...రమణ! తలోచుకున్న రమణ చేతులు జోడించి పైకి చూశాడు.

ఎదురుగా దూరంగా ఉన్నానిడని ఎక్కడో చూసినట్టనిపించింది.

ఆమెలో బాలాపనార్సు రావడం వల్ల తొందరగా గుర్తు పట్టలేక పోయాడు. చివరికి చప్పున జ్ఞాపకం వచ్చి గుర్తు పట్టాడు!

యిక అక్కడ కూర్చోలేకపోయాడు కుర్చీలో కూర్చున్న మిత్రునిశరీరంలోని రక్తంనల్లబడ్డం శంకరం చూడలేదు.

రమణ హృదయం ముక్కలైంది. పరిశత అద్దాలా చెల్లా చెదరయింది.

యింక అక్కడ కూర్చోలేకపోయాడు

"నే రాత్రి బండికి యిటికి వెడుతున్నానని" అబద్ధం చెప్పేసి అక్కడ కూర్చుండడం పడక వెళ్ళిపోయాడు.

* * *

మర్నాటి మ్యాప్ పేపరు చదువుతూ ఒక్కసారిగా ఆగిపోయాడు. ఎవరో యువకుడు రైలుకిందపడి ఆత్మహత్య చేసుకున్నాడని ఉంది. "ఎవరోపాపం అనుకుని అనుకున్నాడు.

కాలేజికి వెళ్ళాక "ఆత్మహత్య చేసుకున్నది రమణ" అని తెలిసింది.

శంకరం నమ్మలేదు.

వేరుగా రమణ రూంకి వెళ్ళాడు.

శంకరం వెళ్ళగానే ఇటాయన ఒక ఉత్తరం యిచ్చి వెళ్ళాడు.

ఉత్తరం విప్పాడు.

డియర్ శంకర్!

నన్ను మరిచిపోవడానికి ప్రయత్నించు. నేను వెళ్ళిచేసుకో దల్లులేదు కారణం... చెప్పడానికి..... చెప్పలేను ఏం చెప్పను. నా బాధకి భాషలేదు. నామోనాన్ని ఏ మాటల్లోకి నింపి నీ ముందుంచను నిన్న వదినగా పరిచయం చేసిన ఆమెను నేను...నేను...మనించు శంకరం ఆమె నీ యింటి కోడలని తెలియక నీ ముందు చెప్పాను.

నిజంగా నాకు తెలియదు శంకరం ఆమె పెళ్ళయిందని..... తెలిస్తే చెప్పేవాడినికాదు శంకరం... ఇప్పుడేమయింది

ఆమె పదోమాట ఎరగదు శంకరంఇక జన్మలో ఎవ్వరికీ అనుకోదని దూరతీరాలకు వెడుతున్నాను మన్నించుశంకరం గతాన్నంతా మరిచిపో—రమణ"

ఉత్తరం చదివి కన్నీళ్ళు తుడుచుకున్నాడు.

నడిచి వెడుతున్న శంకరం కాళ్ళకింద వేగ పువ్వు నలిగింది.

"పూచిన ప్రతిపువ్వు దేవతార్చనకి కోచుకోదు. అలాగే మనిషికూడా సుఖాన్ని కోచుకోడు

[illegible]

ప్రాణమిచ్చినమిత్రుడు

వెయ్యేళ్ల తరువాత మనిషి స్వరూపం

మరో వెయ్యేళ్ల తరువాత కూడా స్వరూపంలోగాని స్వభావంలోగాని మార్పురానిలేకుండా మనిషి ఇలాగేవుంటాడా అనేకొంతమంది ఆలోచనా పరులకు కనబడుతోంది. రష్యన్ ఖగోళశాస్త్రజ్ఞుడైన వ్లాడిమిర్ షిమ్కేవిచ్ వారిలో ఒకరు.

ప్రమేయా నేను సూర్యుడి ఆ విషయాన్ని గురించి నిరాశాశావాలతో లేనుకొడగుపాలలో నివసించే ఆది మానవునికి మనకి తేడా ఉన్నట్టే మరో ఐదు అయిదు వందల సంవత్సరాల తరువాత మనకి భవిష్య మానవునికీకూడా తేడా వుంటుందనే సిద్ధాంతం ఒకటుంది దాని ప్రకారం అయితే అప్పటికి ప్రతి మనిషికీ మెదడు పిదదిగా పెరగాలి తత్ఫలితంగా ప్రతి మనిషి తల పెద్దకోసిస్తుంది ఆకారంలో వెడుతుకలు లేని బట్టతలలాగ మారిపోవాలి. ఆహారం సేకరించుకోడానికి కోసం [illegible] మనుషులు చిన్నవిగాను పసిపిల్లల బుర్రలాగా మెత్తగాఉండాలి. అప్పుడు బాల్యదశ చాలా సుస్పష్టంగా వుంటుంది ఇప్పటిపరిణామ, పరిణామం లేని తరువాత మనిషి ఎవ్వరు ఎలా వుంటు రో జోస్యాలు చెప్పడానికి ఎక్కువ అవకాశం వుంటుంది

ఇదంతా ఆశ్చర్యకరంగానే వుంటుంది మనం అనుకున్నాయిలో యీ చిత్రణ మంతా అనాస్యాసంగా మారిపోతుంది మా తరంగాక పరపరా మా తానికి భిన్నం కూడా. ఎందుకంటే ఇటీవల సంతానంలో పరిణామం చాలా ఎక్కువ త్వరితమైనదనే విషయాన్ని లోకంలోకి తీసుకుని చూస్తూనాం 20వ శతాబ్దానికి చెందిన మనం భవిష్యత్తులోని 'అతీత మానవుడు' స్వరూపాలు మనిషిలోని పరిణామంలో తక్కువవాడుగా ఉంటాడని భావిస్తున్నాము. కాని దాని అర్థం రెండు మూడువేల సంవత్సరాల తరువాతి మన సంతతి వారు శారీరకంగానూ, మానసికంగానూ మనకంటే తేలికగా వుంటారని అనుకోవాలనికాదు. ఉదాహరణకు. ప్రాచీనగ్రీకుదేశస్థులు పాదించిన విజయాలను దృష్టిలో పెట్టుకుని చూస్తే అలా అనుకోవాలికి వీలులేదు.

నామట్టుకు నేను భవిష్యమానవుని స్వరూపం ఇప్పటికంటే సమంతభిన్నంగావుంటుందని అనుకోవడం లేదు.

పరమవీరుల సాహసగాథలు

రక్షణసేనలలో అమోఘ ధైర్యసాహసాలు, శౌర్యపరాక్రమాలు ప్రదర్శించినవారిని సత్కరించటమనే అలవాటు ప్రపంచమంతటా వున్నది. అద్భుత ధైర్యసాహసాలను ప్రదర్శించినవారికి బహుమానాలు ఇచ్చటానికి భారతదేశం స్వాతంత్ర్యానంతరమే పతకాలను యేర్పాటుచేసింది.

శౌర్యపరాక్రమాలు ప్రదర్శించినందుకుగాను బహుమానాలు ఇచ్చే సందర్భాలలో "పరమ వీర చక్రం" అత్యున్నతమైనది "వైమానిక యుద్ధ, నౌకాయుద్ధం, లేదా భూయుద్ధాలలో శత్రువుతో పోరాడుట లో అమోఘ ధైర్య సాహసాలను శౌర్యపరాక్రమాలను ప్రదర్శించినవారికి లేదా శత్రువుతోపోరాడుతూ, ఆత్మార్పణంచేసిన వారికి"పరమ వీర చక్రం బహూకరించబడుతుంది.

ఇంతవరకు పదకొండుమంది సైనికులకు పరమవీర చక్రం ప్రదానం చేయబడింది. వీరిలో ఎనిమిదిమందికి దీన్ని మరణానంతరం బహూకరించుట జరిగింది.

పరమవీర చక్రం పొందిన వారిలో కుమావూన్ రెజిమెంట్‌కుచెందిన మేజర్ సోమనాథ్ శర్మ ప్రథముడు. 1947లో నవంబరు నెలలో తయన కాశ్మీర్ లోయలో ఒక కీలకస్థానాన్ని రక్షిస్తుండగా దుండగీండ్రుబుక్కుమ్మడిగావచ్చి దానిపై దాడిచేశారు. దుండగీండ్రు ఇతని సిబ్బందికి పదురెట్లు అధికంగా వున్నారు. మేజర్ శర్మ పమాత్రం జంకలేదు. అద్భుత ధైర్యసాహసాలు, నాయకత్వలక్షణాలు ప్రదర్శించారు. సహచరులనుగొప్పగాప్రోత్సహించారు. వారు పట్టుదలతో దుండగీండ్రతో గంటల తరబడి పోరాడి, శత్రువు నగరికురానున్న ప్రమాదాన్ని తప్పించారు. "ఒక్క అంగుళంకూడా వెనక్కు పోను. ఆఖరి మనిషివరకు పోరాడుతాను" అన్న ఆయన ఆఖరుకు అందించిన సందేశం ఆపట్టుదలతోనే ఆయనపోరాడారు చివరకు కదనభూమిలో వీరస్వర్గం అలంకరించారు.

ఆతర్వాత ఆరువేలలకు, ఇంజనీర్ దళానికిచెందిన 2వలెఫ్ నెంట్ ఇస్పుడు (మేజర్) ఆర్. రాణా ఈ పరమవీర చక్రం పొందాడు. గొప్పపటుదల, శక్తిసామర్థ్యాలు ప్రదర్శించి ఆయన దీన్ని గెలుచుకున్నాడు. భారత సైన్యాలు నౌషేరానుంచి రాజౌరీపురోగమిస్తున్న సందర్భం అది. శత్రువులు మోర్టార్లు విసరుతున్నారు. మరతుపాకులతో అగ్నివర్షం కురిపిస్తున్నారు. ఈయన పమాత్రం భయపడక, దాదాపు దుర్గమమనుకున్న ఒక పనిని సాధించాడు. ఐదుచెట్లురోడ్డుకుఅడ్డంగా పడివున్నాయి. వాటిపక్కగా మందుగుగుళులుకూడా వున్నాయి. ఈ యన ధైర్యంచేసి నుండుకువెళ్ళి ఒంటరిగా ఆ చెట్లను తొలగించాడు.

పరమ వీర చక్రం చరిత్రగర్భాన్ని తిరగేస్తే మూడోపుటలో రాజపుటాణా రైఫిల్స్‌కుచెందిన కంపెనీ హవల్దార్ మేజర్ పీరూసింగ్ పేరు కానవస్తుంది. టిత్వాల్ ప్రాంతంలో ఒక కొండనుపట్టుకునే బాధ్యత ఈతనికి వప్పజెప్పబడింది. ఈశృపిలో సహచరులు అనేకమంది మరణించినా భయపడక పీరూసింగ్, మిగిలినవారిని కూడగట్టుకొని, మంచిపట్టుదలతో ముందుకుపురోగమించాడు పీరూసింగ్‌కుకూడా గాయాలు తగిలాయి. అయినప్పటికీ ఈయనముందుకు చొచ్చుకువెళ్ళి చివరకు పర్వతశిఖరాన్ని చేరుకున్నాడు. శత్రుమధ్యలోకి మిక్కిలి పాయింట్‌తో వారిని పొడిచివేసాడు గాయాలను చిత్తెత్తుకుతున్నప్పటికీ లెక్కచేయక పీరూసింగ్, ఒకదాని తర్వాత ఒకటి మూడు బంకర్లనుంచి శత్రువులను తరిమివేశాడు. ఈవిధంగా ఈయన ఇతరులకు మార్గదర్శకుడయ్యాడు

టిత్వాల్ ప్రాంతంలోనే సిఖ్ రెజిమెంట్‌కుచెందిన లాన్స్‌నాయక్ కరమ్‌సింగ్ (ఇప్పుడు సుబేదార్), అమోఘ శౌర్యపరాక్రమాలను ప్రదర్శించి గొప్పకీర్తి ప్రతిష్ఠలుగడించాడు. అతనికి సంబంధించిన సైనిక కార్యాలా కేంద్రంపై జరిగిన ఎనిమిది దాడులను ఆయన తిప్పికొట్టాడు. మందుగుండుసామగ్రి కొంత పడింది. ఒక కందకంనుంచి మరో కందకానికి పాకుకుమారెళ్ళి పోరాడమని తోటివారిని ఉత్సాహపరిచాడు తోటివారిలో ఉత్సాహం కలిగించటమేకాక ఈయన శత్రుభయంకరుడుగా నిలిచాడు.

1948వ సంవత్సరం ఆఖరిరోజులలో రాజపుట్ రెజిమెంట్‌కుచెందిన నాయక్ జరినాథ్‌సింగ్ జమ్ము - కాశ్మీర్ చర్యల సందర్భంలో. పరమవీర చక్రం గడించుకున్నాడు. ఘోర పరాజయం సంప్రాప్తం కావలసిన సమయంలో ఈయన అమోఘమైన విజయాన్ని సాధించాడు. తోటివారిలో చాలామంది లోపటగానీ గాయపడటంగానీ జరిగినప్పటికీ, భయపడక ఈయన మిగిలిన కొద్దిమందిని తలివితేటలతో జాగ్రతగా వినియోగించి 500 మందిదుండగీండ్రను తరిమికొట్టాడు.

ఆతర్వాత 18 సంవత్సరాలకు మరల డిశంబరు నెలలో గోర్ఖా రెజిమెంట్‌కుచెందిన కెప్టెన్ గురుబచన్‌సింగ్ సలారియాకు పరమవీర చక్రం లభించింది. అయితే ఇస్పటి పరిస్థితులు వేరు. యుద్ధానికి పేషన్స్ తరఫున నేవనేసు, ప్రపంచ [illegible] [illegible] ఈయన [illegible] [illegible] ఇటాలియన్ వీరిపేర్లు మారుమ్రోగాయి

నాయక్ అబ్దుల్ హమీద్. తేమ్ కరన్ రంగంలో ఒక కీలక స్థానంవద్ద 106 ఎం. ఎం. రీకాయిల్ లెస్ గన్స్ డిటిస్ మౌంటు ఒకదానికి బాధ్యతవహిస్తున్నాడు. శత్రువులు శతఘ్నులు పేల్చి అగ్నివర్షం కురిపిస్తుండగాఈయన తన జీపు మీద శత్రువుల ప్రక్కకుచేర్చి, తుపాకులతో రెండు పాటన్ టాంకులను ధ్వంసం చేశాడు. శత్రువుల శతఘ్నులను పేల్చుటకు భయపడక ఈయన మూడో పాటన్ టాంకుకు దెబ్బకొట్టడానికి సిద్ధపడుతుండగా శత్రువుల శతఘ్నులు తుపాకిగుండు ఒకటి ఇతని జీపుకు తగిలి ఈయన అక్కడికక్కడే అమరులు కోల్పోయారు. ఈతని ఉదాహరణ ఈయన సహచరులకెంతగానో ఉపయోగపడి డివిజన్‌లోని వారందరినీ ఉత్సాహపరిచింది.

రచన

మేజర్ ఆర్. ఎస్. సేథ్

తన సహచరులతో కలిసి ధైర్యంగా పోరాడి. సైనికుల బలం అధికంగా వున్నప్పటికీ వారిదండయాత్రలు రెంటిని తిప్పికొట్టాడు. శత్రువులు టాంకులతో మరోసారి దండయాత్రకుతలపడ్డారు. ఖాపా అతని సహచరులు ఆఖరివరకు తీవ్రంగా పోరాడి శత్రువులను చాలామందిని చంపారు. తన అలవికి మించిన టతవరకు ఖాపా పోరాడుతూనే వున్నాడు.

ఇదే సమయంలో సిఖ్ ప్రాంతంలో సిఖ్ రెజిమెంట్‌కుచెందిన సుబేదార్ జోగీందర్ సింగ్ ఒక కీలక పోరాటంలో పాల్గొంటున్నాడు అనేక దుర్భర పరిస్థితులు నెదుర్కొంటూ ఆయన పోరాటాన్ని కొనసాగిస్తున్నాడు. పరిస్థితి చేయిజారిపోయే స్థితిలో సుబేదార్ జోగీందర్ సింగ్. అతని సహచరులు తుపాకులకు బాయనెట్లు అమర్చి ముందుకు చొచ్చుకు వస్తున్న చైనీయులపై వాటిని ప్రయోగించి చాలామందిని హతమార్చారు. తమ అలవికి మించేటంతవరకు అతనూ అతని సహచరులూ పోరాడుతూనేవున్నారు.

1962లోపరమవీర చక్రం లభించిన వీరులలో మేజర్ సైతాన్‌సింగ్ ఆఖరివాడు. ఇది మరణానంతర బహుమతి. కుమావూన్ రెజిమెంటుకు రెండో పరమవీర చక్రం ఈయనే సాధించాడు. ఘుషుల్ రంగంలో రెజాంగ్లావద్దనుమారు 17 వేలఅడుగుల మేరయేర్పాటైవున్న ఈయన స్థావరాలపై శత్రువులు శతఘ్నులను ప్రయోగించి అగ్నివర్షం కురిపించారు. ఒకటి తర్వాత ఒకటివరుసగా దండయాత్రలు జరిపారు. ఇతని సహచరులు నిరుత్సాహపడకనిలదొక్కుకుని పోరాడ గలిగారంటే. ఈయనప్రదర్శించిన ధైర్యసాహసాలు పటుదల. ఇవే అందుకు కారణం ఆఖరి తణవరకు ధైర్యంతో పోరాడేట్లుగా ఈయన తన సహచరులను ప్రోత్సహించాడు. శత్రువుకు గొప్ప నష్టం కలిగించాడు.

అది 1962వ సంవత్సరం. నెట్టెంబరు నెల కంపెనీక్వార్టర్ మాస్టర్ హవల్దార్ అబుల్ హమీద్. లెఫ్టినెంట్ కర్నల్ ఎ.బి. తారాపోర్ దేశగౌరవప్రతిష్ఠలు నిలబెట్టి లేవానికి గొప్పత్యాగాన్ని చేశాడు

రోదసీ పరిశోధనలో అద్భుతమైన ప్రగతి

(శివ పేజీ తరువాయి)

తల్చినదు పాడినప్పుడు కావలసి వచ్చిన శక్తులు కాలుగైదు రెట్లు ఎక్కువ శక్తి రోదసీలో కావలసి వచ్చింది.

ఈ విషయాన్ని గురించి ఆలోచించవలసి వుంటుంది. అసలు మనిషి రోదసి లోకి వెలుపలికి వచ్చి రోదసిలో పని చెయగలుగుతాడా అనే సందేహాలు వచ్చాయి. ఈ సందర్భంలో కార్యరాహిత్య స్థితిలో వుండగల్గే టందుకు భూమి మీద ఇచ్చే తర్ఫీదు ఇంకా ఎక్కువ సమగ్రమైనదిగా వుండాలని నిపుణుల పరిశీలన అభిప్రాయం. ఈ విషయంలో అంతా రోదసి యాత్రికుని మీదనే ఆధారపడి మొట్ట మొదట సారిగా రోదసి లోకంలోనుంచి బైటరోదసిలోకి అడుగు పెట్టేవాని పరిస్థితి ఈ తరాని మనిషి నీటిలో దిగినట్లుగా వుంటుంది. కాని అతడు పదో విధంగా ఒడ్డుకు చేరుకోవాలి.

"రోదసి ఈతనను మనం భూమి మీదనే నేర్చుకోవాలి. రోదసిలో నడవడానికి ఎటుకావాలంటే అటు తిరగడానికి ఉపయోగించే సాధనాలను వాడటం ఎలాగో కూడా భూమిమీదనే నేర్చుకోవాలి. అప్పుడు రోదసియాత్రికులు తమ దృష్టిని, శక్తిని శాస్త్రప్రయోగాల మీద ఇతర ఉపయోగకరమైన పనుల మీ కేంద్రీకరించగల్గుతారు.

రోదసీ యానానికి మనిషి తప్పనిసరిగా అవసరమని రుజువైంది. ఇటి పద్ధతులలో జరిగే రోదసి పరిశోధనలో అతడు నానాటికీ ఎక్కువ పాత్రను నిర్వహించగల్గుతాడని మనం ఆశించవచ్చు.

నెలకు రు: 25/- వాయిదాపైన

ట్రాన్సిస్టర్ పొందండి. ఆల్ వేవర్ల్ 8 బ్యాండ్స్ స్పీకర్ (జపానీస్ మోడల్) 2 సంవత్సరాలు గ్యారంటీ ఈ రోజే మీ ఆర్డరు బుక్ చేయండి లేదా ఇంగ్లీషులో వ్రాయండి: ఆర్డరు బుక్ చేయుటకు పేజీలు కావలెను.

KUMAR ELECTRONICS (D.S.)
P.B. No. 1368: DELHI-6.

నెలకు రు: 20/- వాయిదాల పైన

ట్రాన్సిస్టర్ పొందండి. ఆల్ వేవర్ల్ ట్రాన్సిస్టర్ (జపాన్) 3 సంవత్సరాల గ్యారంటి

JOLLY 68

ఈ కోపన్ ఇంగ్లీషులో మీ ఆర్డర్ బుక్ చేయండి ఏజంటుకూడా కావలెను

NATIONAL ENGG. CO (D.S.)
P.B. No. 1080, DELHI-6.

ఈ నెలలో

జాతీయ పతాకాలు

ఉచితంగా శుభ్రం

చేయబడును

ఫ్యాషన్స్ (ఆటోక్లాక్)

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

(A.A.)

ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో మహిళలు

ఆరోగ్య సౌభాగ్యములకు ఆధారపడునది

లోధ్ర

66 సంవత్సరముల పైగా ప్రసిద్ధినొందినది

కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్

రాయపేట, మద్రాసు-14

సీతారామ జనరల్ స్టోర్స్ (ఎజన్సీస్)

విజయవాడ-సికింద్రాబాదు-మధుర-తిరుపతి-గుంటూరు-వెంకటగిరి

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాతనే నా మీకిట్టి కారణమువల్ల వైనాస్త్రీపురుషసంబంధములైన గుప్తరోగములు వచ్చినయెడల ఏర్ సంవత్సరముల అనుభవము. పరిశోధనము పొందిన డా॥ పాపోవ్ (GOVT. REGD.) గారిని సంప్రదించిన కొత్త యౌషధము పుట్టిని పొందగలరు మీకిట్టి సంశోధము అవసరము లేదు. పోషణములతోపాటు విద్యుత్ యంత్రములతోగూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగాను చదడము సంప్రదించు వేళలు ఉదయం గం॥ 9 నుండి రాత్రి 8.

కులీప్ మెడికల్ హాల్

మొఘల్ జాహీ మార్కెట్ వద్ద

ఫోన్ నెం 52237

నిద్రలేమి

ఆపరేషన్ లేకుండా

ఆధునిక పద్ధతి

ఆధునిక పద్ధతి ద్వారా నిద్రలేమి, నరాల బలహీనత, నరాల నొప్పులు, మ